




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :86 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శనివారం 03 జనవరి 2026


# జోగి రమేశ్‌కు మళ్లీ కస్టడీ...

## భార్య,కుమారుడికి నోటీసులు

- జోగి రమేశ్ కు బిగుస్తున్న కేసుల ఉచ్చు
- జోగి సోదరులను మరోసారి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు
- విజయవాడ జిల్లా జైలుతో ఉన్న జోగి



నకిలీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ కు సంబంధించిన దర్యాప్తు మరింత వేగం పుంజుకుంది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న జోగి రమేశ్, ఆయన సోదరుడు రాములును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి కస్టడీలోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం వారిద్దరినీ అధికారికంగా కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు, మూడు రోజుల పాటు లోతైన విచారణ చేపట్టనున్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నకిలీ మద్యం తయారీ, సరఫరాకు సంబంధించిన కేసులో ఇప్పటికే జోగి బ్రదర్స్‌ను సిట్ అధికారులు ఒకసారి ప్రశ్నించిన విషయం తెలిసిందే. అయితే అప్పటి విచారణలో వెలుగులోకి రాని కీలక అంశాలు, మరికొందరు వ్యక్తులతో ఉన్న సంబంధాలు, నిధుల లావాదేవీలపై స్పష్టత కోసం రెండోసారి కస్టడీ అవసరమని అధికారులు భావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జోగి రమేశ్, రాములు ఇద్దరూ రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జోగి కుటుంబ సభ్యులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. జోగి రమేశ్ అరెస్టు సమయంలో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లిన సందర్భంలో అక్కడ జరిగిన ఘటనలపై నమోదు చేసిన కేసులో భాగంగా, ఆయన భార్యతో పాటు కుమారుడికి సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసులు అందజేశారు. ఆసుపత్రిలో అద్దాలు ధ్వంసం చేయడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో ఈ కేసు నమోదు అయ్యింది. మరోవైపు, నకిలీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ వ్యవధి కూడా పొడిగించారు. ఈరోజు రిమాండ్ గడువు ముగియడంతో నిందితులను విజయవాడ జిల్లా జైలు నుంచి కోర్టుకు తరలించారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈ నెల 16వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం నిందితులను తిరిగి జిల్లా జైలుకు తరలించారు.

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం

# ప్రత్యేక కమిటీ

- సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 (కేడబ్ల్యూడీటీ–2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.

# ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోంది

- సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు
- 'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి
- మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు
- కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. షర్మిల మాట్లాడుతూ, "గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది" అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం 'జీ రామ్ జీ' పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు. "గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?" అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. "మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?" అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న 'జీ రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

## వల్లభనేని వంశీకి హైకోర్టులో

# తాత్కాలిక ఊరట

- అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు
- వంశీతో పాటు మరో 8 మందిపై కేసు నమోదు
- ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న వంశీ



వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. బెజవాడ మాచవరం పోలీసులు నమోదు చేసిన హత్యాయత్నం కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా వంశీని అరెస్టు చేయవద్దంటూ కోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వెకేషన్ బెంచ్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. కేసు వివరాల్లోకి వెళితే... నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఈ నెల 17న మాచవరం పోలీస్ స్టేషన్‌లో వంశీపై ఫిర్యాదు చేశాడు. వల్లభనేని వంశీ అనుచరులు తనపై దాడికి పాల్పడ్డారని, తనను హత్య చేయడానికి ప్రయత్నించారని ఆరోపించాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన విషయం బయటకు రావడంతో వంశీ ఒక్కసారిగా అందుబాటులో లేకుండా పోయారు. ఆయన అజ్ఞాతంలోకి వెళ్లినట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇతరులు కూడా కనిపించకపోవడంతో, వారిని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కొన్ని బృందాలు హైదరాబాద్ కేంద్రంగా గాలింపు చర్యలు చేపట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వంశీ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. తనపై పెట్టిన కేసు రాజకీయ ప్రేరణతో కూడినదని, తప్పుడు ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేశారని వంశీ తన వాదనలో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు, ప్రస్తుతం వంశీని అరెస్టు చేయవద్దంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

# పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతులమీదగా రైతుల కి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణి

అక్షర విజేత జీలుగుమిల్లిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. భూమి హక్కులకు సంబంధించిన పూర్తి స్పష్టత కల్పించడంలో పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, వీటి ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం రైతుల పాసుపుస్తకాల్లో రాజకీయ ప్రచారాన్ని ప్రవేశపెట్టి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అటువంటి విధానాలకు స్వస్తి పలికి, రాజముద్రతో అధికారికంగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులు, రైతు కూలీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్,



మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సొసైటీ ప్రెసిడెంట్ సరిపల్లి సత్యనారాయణ రాజు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, సర్పంచ్ బుద్దా జగ్గారావు, జనసేన అధ్యక్షులు సంకుల రామకృష్ణ, తహసిల్దార్ ఉదయ్ కుమార్, వీఆర్వో జగదీశ్వరి, పంచాయతీ అధికారులు, కూటమి నాయకులు గూడెల్లి లక్ష్మీనారాయణ, సాంబ, తోట బాలు, కోలా మధు, బండారు అనిల్, సిరిబత్తుల మధు తదితరులు పాల్గొన్నారు

## పల్లిపాడు లో రైతుల పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం పాల్గొన్న మంత్రాలయం మండల టిడిపి ఇంచార్జ్. ఎన్. రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్. వాల్మీకి బి లక్ష్మన్న

అక్షర విజేత మంత్రాలయం: కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం పల్లిపాడు గ్రామంలో రైతుల పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం సభ జరిగింది. సభాధ్యక్షుడిగా జ్ఞానేష్ ఉన్న ఈ సభకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న హాజరైనారు. ఈ సభలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఎన్ చంద్రబాబు నాయుడు ఆదేశం ప్రకారం జరిగిందని, రైతుల పక్షపాతి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఆర్థికంగా ఎంతో సాయం చేశారని, వైయస్ జగన్ ప్రభుత్వ పాలనలో రైతులు ఎంతో నష్టపోయారని ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్



చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కే పవన్ కళ్యాణ్ వీరిద్దరి నాయకత్వంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తున్నారని, రైతులను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం మన ఎన్డీఏ ప్రభుత్వం అని లక్ష్మన్న తెలిపారు. ఈ సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దారు మరియు అఫీషియల్స్,



ఎస్ఐరమేష్ రెడ్డిగారు, టిడిపి కోసిగి మండల అధ్యక్షులు పి రామి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాడిగేని అయ్యన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, పక్కరాణి వెంకటేశులు, కోసిగయ్య, వీరేష్, రాజేంద్ర, నాగిరెడ్డి టిడిపి ముఖ్య నాయకులు టిడిపి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

అక్షర విజేత ఎమ్మిగనూరు:ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఈరోజు ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు మరియు బ్యాంక్ సిబ్బంది సమక్షంలో బ్యాంకుకు సంబంధించిన నూతన "క్యాలెండర్" ను ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి. తమ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సహకార బ్యాంకులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని, సభ్యులకు మెరుగైన సేవలు అందించడంలో ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ ముందుండటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కె. మిన్నప్ప, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంబి మహేష్, బ్యాంక్ సీఈఓ, డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ మఠంలో బంగారు పల్లకోత్సవం

అక్షర విజేత మంత్రాలయం:పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శుక్రవారం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం సెక్యూరిటీ ఇంచార్జ్ రమేష్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రామానుజులు

అక్షర విజేత మంత్రాలయం:కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామానుజులు కర్నూలు జిల్లా ఎస్పీ బంగ్లా నందు ఎస్పి విక్రాంత్ పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మరియు అలాగే డిఐజిగా పదోన్నతి పొందిన జిల్లా ఎస్పి విక్రాంత్ పటేల్ కు పూల బొకే ఇచ్చి అభినందనలు తెలియజేసిన మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రామానుజులు.



# ఘనంగా మహిళా అధ్యక్షురాలీ జన్మదిన వేడుకలు.

రామకుప్పం, అక్షరవిజేత :- కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ చంద్రకళ జన్మదినాన్ని పురస్కరించుకుని కుప్పం శ్రీ తిరుపతి గంగమాంబ దేవాలయంలో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు ఆధ్వర్యంలో మహిళా అధ్యక్షురాలు చంద్రకళను నియోజకవర్గ తెలుగు మహిళా నేతలు తిరుపతి గంగమాంబ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు అనంతరం చంద్రకళను ఘనంగా దుశ్యాలవలు మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు, అనంతరం మహిళలకు పసుపు కుంకుమ సారే ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైసింగ్ కమిటీ మెంబర్ సుగుణమ్మ, కాణిపాకం బోర్డు మెంబర్ వసంతమ్మ ,కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అలివేలు, తిరుపతి గంగమాంబ బోర్డ్ సభ్యులు శారదమ్మ, నరేష్, శశికళ, రాధ, జనసేన నవనీత, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





## మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలి.

అక్షర విజేత మెంటాడ:
గ్రామీణ పేదలకు బాసటగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం అమానుషమని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు పేర్కొన్నారు. శుక్రవారం లోతు గెడ్డ గ్రామంలో ఉపాధి వేతన దారులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకుందని, ఈ పథకం ద్వారా వలసదారులు తగ్గు ముఖం పట్టడం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం గోడపత్రికను విడుదల చేశారు. యధావిధిగా మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ కృష్ణవేణి,వ్యవసాయ కార్మిక సంఘ మండల అధ్యక్షురాలు సన్యాసమ్మ,పావని, వీరమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'పల్లి' ఆశయ సాధనకు కృషి చేయాలి

### - 67వ జయంతి సభలో వక్తలు వెల్లడి

అక్షర విజేత మెంటాడ: ఉపాధ్యాయ ఉద్యమ నేత,సామాజిక ఉద్యమ నాయకులు, అమరజీవి పల్లి తిరుపతిరావు ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మిరియాల కృష్ణారావుతోపాటు ఇతర వక్తలు పిలుపునిచ్చారు. కీర్తిశేషులు పల్లి తిరుపతరావు 67వ జయంతి సభ గుర్ల గ్రామంలో జెవివినేత గండ్రేటి లక్ష్మణరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మిరియాల కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న పల్లి తిరుపతిరావు గ్రామ అభివృద్ధితో పాటు పెద్దలని చైతన్యవంతులను చేసి సామాజిక ఉద్యమాన్ని నడిపారని, గుర్ల గెడ్డ మినీ రిజర్వాయర్ పూర్తి చేసి రైతులకు సాగునీరు సాధించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సాధించుకోవాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ గుర్ల గెడ్డ ప్రాజెక్టు భూ కబ్జాదారుడు నుండి కాపాడుకోవాలని అన్నారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి గుర్ల గెడ్డ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారని ఇందుకుగాను ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మంత్రి సంధ్యారాణి ప్రభుత్వంపై ఒత్తిడికి ప్రజలంతా కలిసి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నేత గండ్రేటి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చెరకాన రామానాయుడు, ఏ ఆనందరావు, దప్పు శ్రీను, పల్లి అప్పలనాయుడు,ప్రభూజీ,రెడ్డి రాజప్పల నాయుడు, పి అప్పలనాయుడు,కె. సూర్యనారాయణ,జివి నారాయణ, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.




## 97 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

అక్షర విజేత మెంటాడ: మండలంలోని బడేవలస గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. రీ సర్వే జరిగిన గ్రామాలలో భూ హక్కు దారులకు 97 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం మండల తాసిల్దార్ అరుణ్ కుమారి చేపట్టారు. శుక్రవారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు రీ సర్వే జరిగే గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ హేమంత్ కుమార్, గ్రామ నాయకులు మీసాల గురు నాయుడు, సువ్వాడ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## సిఐ రమేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన :టీడీపీ నాయకులు

చిలకలూరిపేట అక్షర విజేత నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అర్బన్ సిఐ పి. రమేష్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ఆధ్వర్యంలో సిఐకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , పార్టీ నాయకులు గంజి మోహన్, పదో వార్డు టీడీపీ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు. సిఐని కలిసి శాలువాతో సత్కరించు , నూతన సంవత్సరంలో పట్టణ శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.





### బిజెపి నాయకులు మరియు దేశాయి నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి చిలకలడోన నాయకులు.బి రవి. హోటల్ నరేంద్ర

అక్షర విజేత ఎమ్మిగనూరు:నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మిగనూరు అసెంబ్లి నందవరం మండలకేంద్రం దేశాయ్ నెట్వర్క్ మరియు బిజెపి కార్యాలయంలో బిజెపి నేత గురురాజ్ దేశాయ్ కి రాత్రివేళలో కూడ అభిమానులు, కార్యకర్తల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయటం విశేషం. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియొజకవర్గం నుండి చిలకలడోణ, వగరూరు, నందవరం మండలం నుండి నగలదిన్నె, చిన్నకొత్తిలి మరియు గురజాల గ్రామాల బిజెపి సినియర్ నాయకులు మరియు ఎమ్మిగనూరు మండలం నుండి తిమ్మాపురం, పార్లపల్లి మరియు కూలురు గ్రామము నుండి అభిమానులు పాల్గొన్నారు.



అక్షర విజేత



# ప్రత్తిపాటి పుల్లారావును కలిసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినజనసేన యువనేత మండలనేని చరణ్ తేజ

చిలకలూరిపేట అక్షర విజేత నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేట మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారిని వారి నివాసంలో జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వంఅనంతరం చరణ్ తేజ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా రంజక పాలన సాగుతోందని కొనియాడారు. ముఖ్యంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి సమన్వయంతో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కిందని ఆశాభావం వ్యక్తం చేశారు. “ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరుద్యోగులకు భరోసానిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకం. రాబోయే రోజుల్లో రాష్ట్రం స్వర్ణాంధ్రగా మారుతుందనడంలో సందేహం లేదు.“ అని చరణ్ తేజ పేర్కొన్నారు.నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు పుల్లారావునియోజకవర్గ అభివృద్ధిలో ప్రత్తిపాటిపుల్లారావు పాత్ర అమోఘమని చరణ్ తేజ ఆయనకున్న రాజకీయ అనుభవం, అభివృద్ధి పట్ల ఉన్న విజన్ నియోజకవర్గానికి ఎంతో మేలు చేస్తుందని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా పుల్లారావు ఆదర్శప్రాయులని కూటమి నేతలందరినీ కలుపుకుని పోతూ, చిలకలూరిపేటను అన్ని రంగాల్లో ముందుంచడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రత్తిపాటి పుల్లారావు కి శుభాకాంక్షలు తెలిపారు





# ప్రజల ఆస్తుల జోలికి వెళ్లడమే జగన్ చేసిన అతి పెద్దతప్పు : ప్రత్తిపాటి

**లి ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై జగన్ మోజు.. వైసీపీని ఫ్యాక్ట్స్ కు దూరం చేసింది**

**: ప్రత్తిపాటి.లి తమ భూముల పుస్తకాలు, సర్వేరాళ్లపై జగన్ బొమ్మలుండటాన్ని ప్రజలు భరించలేకపోయారు**

**: ప్రత్తిపాటి.ᑕ రాజముద్ర, హద్దుల వివరాలు, భూ పటాలతో కూడిన పూర్తి సమాచారంతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలతో భవిష్యత్ లో రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉండవు.**

**గొట్టిపాడు, ఉన్నవ, అప్పాపురం గ్రామాల్లో రైతాంగానికి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట అక్షర విజేత రాష్ట్రమే తన జాగీర్ అన్నట్టు తలతిక్క నిర్ణయాలు తీసుకున్న జగన్ వైఖరిని, వారసత్వంగా తమకు సంక్రమించిన భూముల పాసుపుస్తకాలు, సర్వేరాళ్లపై తన బొమ్మలు వేసుకోవాలన్నఆయన ప్రచారపిచ్చిని ప్రజలు భరించలేకపోయారని, అందుకే సమయం చూసి వైసీపీని సాగనంపారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పుస్తకాల పంపిణీలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు, యడ్లపాడు మండలం ఉన్నవ, నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామాల రైతాంగానికి, కూటమినాయకులతో కలిసి కొత్త పాసుపుస్తకాలు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల్ని ఉద్దేశించి, కార్యక్రమానంతరం విలేకరులతో ప్రత్తిపాటి మాట్లాడారు. భూ హద్దుల వివరాలు..ఇతరత్రా పూర్తి సమాచారంతో ప్రభుత్వ రాజముద్రతో నూతన పాసు పుస్తకాలుభూముల హద్దులకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు, మ్యాప్ తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల్ని ప్రభుత్వ రాజముద్రతో రైతాంగానికి అందించాలన్న చంద్రబాబు నిర్ణయం తిరుగులేనిదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో కూడా భూ యజమానులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించిందన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో అధికారులు అన్ని వివరాలు, భూమి హద్దుల్ని తెలిపే మ్యాప్ తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల్ని అందచేస్తున్నారని, గతంలో ఉన్న రెండు పాసు పుస్తకాల స్థానంలో ఒక్కటే అందచేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎవరైనా కొత్త పాసుపుస్తకం పోగొట్టుకుంటే స్థానిక సచివాలయం ద్వారా మరలా నకలు పాసుపుస్తకం పొందవచ్చన్నారు. తన ఫోటోలు.. తన పార్టీ రంగులుండాలన్న పిచ్చి నిర్ణయాలే జగన్ కు చేటు చేశాయి.జగన్ ప్రచారపిచ్చి.. ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై ఆయన మోజే. వైసీపీని వాస్తవాలకు (ఫ్యాక్ట్స్) కు దూరం చేసి, 11 స్థానాకలు పరిమితం చేసిందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి పథకం. ప్రతి కార్యక్రమంలో తన ఫోటోలే ఉండాలనే పిచ్చితో పాటు. భవనాలకు పార్టీ రంగులు వేయాలనే మరో నిర్ణయమే జగన్ కు చేటుచేసి, ఇప్పుడు ప్యాలెస్ లకు పరిమితం చేసిందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా సంక్రమించిన భూముల్లో వేలు పెట్టి, ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూముల్ని కాజేయాలని చూసినందుకే వైసీపీ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్ బొమ్మతో సర్వే రాళ్లు తయారుచేసినవారు, అన్నివిధాల నష్టపోయి, రోడ్ల పాలు అయ్యారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ మాదిరిగా ఎన్టీఆర్, చంద్రబాబు ఫోటోలు ఉండాలనే ఆలోచన చేయకుండా కూటమిప్రభుత్వం సర్కార్ రాజముద్రతో పాసు పుస్తకాల పంపిణీ చేపట్టడం నిజంగా ప్రజలు గర్వించే విషయమన్నారు. అడగకుండానే తమకు మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని, అప్పుడే వారికి, రాష్ట్రానికి శ్రేయస్కరమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రతి రోజూ పండగనేలా చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకోసం పనిచేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. నిన్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికితే, నేటి నుంచి 9వ తేదీవరకు కొత్త పాసు పుస్తకాల పంపిణీతో రైతు కుటుంబాల్లో సంతోషం నింపిందన్నారు. ఇది ముగేసేలోపు ప్రజల ముంగిటకు ప్రభుత్వం సంక్రాంతి సంతోషాల్ని తీసుకెళు తుందన్నారు. అనంతరం గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ నాకు పదవి రావటానికి కారణం మా ప్రియతమా నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలులిపి, ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నారా లోకేష్ గారు ఆసియా ఖండంలోనే అతిపెద్ద మిర్చి యార్డ్ బాధ్యతను నాపై నమ్మకం ఉంచి అప్పగించినందుకు అదే విధంగా కట్టుబడి పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, కుర్రా రత్తయ్య, పావులూరి శ్రీనివాసరావు, ధూళిపాళ్ల పద్మ, నాగబైరు ఆంజనేయులు, దండ శ్రీను, కొత్త మోహన్, తాళ్లూరి సాంబశివరావు, పోపూరి వెంకయ్య, నాగళ్ల రాంబాబు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు హరిబాబు,గుర్రం నాగ పూర్ణచంద్రరావు,నల్లూరి హరిబాబు, మస్తాన్ వలి ఎమర్వోలు, సర్వేయర్లు, ఆర్.ఐ లు అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన హామీనీ అమలు చేయాలి

**.పోలవరం జిల్లా కోసం నాల్గవ రోజు రిలే దీక్షలకు సిపిఎం పార్టీ పూర్తి మద్దత్తు. సిపిఎం పార్టీ పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్.బుట్టాయగూడెం .**





అక్షర విజేత .ప్రజాభిప్రాయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా ప్రకటించారని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో పోలవరం జిల్లా కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సిపిఎం మండల కమిటీ బృంద కార్యదర్శి కారం భాస్కర్,బొరగం భూచంద్రరావు, మడివి చలపతిరావు , తామ బాలకృష్ణ లు దీక్షలకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం అశాస్త్రీయంగా ప్రజాభిప్రాయానికి భిన్నంగా పోలవరం జిల్లా ప్రకటించిందని తెలిపారు. పోలవరం నిర్వాసితుల కోసమే పోలవరం జిల్లా అని పేరు పెట్టామని మంత్రులకు చంద్రబాబు నిత్యం గొప్పలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు కట్టే ప్రాంతం పోలవరం, వేలేరుపాడు, కుకునూరు మూడు మండలాలు నిర్వాసితులు మరొక బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం మూడు మండలాల్లో పునరావాసం కల్పిస్తున్నప్పుడు దీన్ని మినహాయించడం అర్ధరహితమని మండిపడ్డారు. ప్రతీ సోమవారం పోలవరం అన్న చంద్రబాబు పోలవరం లేని పోలవరం ప్రకటించడం ఏమిటని అన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా పోలవరం జిల్లా చేయాలనీ , పోలవరం త్యాగాలకు ప్రభుత్వం విలువ ఇవ్వాలని, జిల్లా కోసం చేస్తున్న దీక్షలకు పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

## చిలకలూరిపేటలో జనసేన నూతన సంవత్సర వేడుకలు మండలనేని చరణ్ తేజకు శుభాకాంక్షల వెల్లువ

గణపవరం అక్షర విజేత చిలకలూరిపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ శ్రేణులు నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.గణపవరంలో కోలాహలంనాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని చరణ్ తేజకు చెందిన టొబాకో కంపెనీ ఆవరణలో ఈ వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి అభిమానులు, పార్టీ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. తమ నాయకుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వారంతా ఎంతో ఆసక్తి కనబరిచారు.జనసైనికులు, వీర మహిళల సందడిఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి వెన్నుముకగా నిలిచే వీర మహిళలు, యువ జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మండలనేని చరణ్ తేజను పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. చరణ్ తేజ అందరినీ ఆత్మీయంగా పలకరించి, వారితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచుకున్నారు.సేవా దృక్పథంతో ముందుకుఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. అభిమానులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలు జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో న



# చెప్పినట్టే రేషన్ దుకాణం ఏర్పాటు : ప్రత్తిపాటి

**-టిడ్కో గృహలబ్ధిదారులకోసం సముదాయంలోనే రేషన్ దుకాణం ప్రారంభించిన ప్రత్తిపాటి.- రేషన్ నాణ్యతను పరిశీలించి, కార్డుదారులకు స్వయంగా పంపిణీచేసిన ఎమ్మెల్యే.**









చిలకలూరిపేట అక్షర విజేత

పట్టణానికి కాస్త దూరంగా ఉన్నందున, సకాలంలో తమకు రేషన్ ఇతర ప్రభుత్వ సేవలు అందడం లేదన్న టిడ్కో గృహ లబ్ధిదారుల విజ్ఞప్తి దృష్ట్యా, వారుండే చోటనే రేషన్ పంపిణీ జరిగేలా వెంటనే చర్యలు తీసుకున్నామని, టిడ్కో సముదాయంలో రేషన్ దుకాణం ఏర్పాటుకు కృషిచేసిన కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, ఇతర అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. వారంలోనే రేషన్ పంపిణీ అందుబాటులోకి తీసుకొచ్చాం శుక్రవారం ఆయన ఎన్టీఆర్ నగర్ (టిడ్కో గృహ సముదాయం) నివాసుల కోసం ఏర్పాటుచేసిన రేషన్ దుకాణాన్ని ప్రారంభించి, స్వయంగా కార్డుదారులకు రేషన్ అందించారు. రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించిన ప్రత్తిపాటి.. ఎలా ఉంటున్నాయని కార్డుదారుల్ని ప్రశ్నించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సేవలు, పథకాల్ని వారికి చేరువ చేయడంలో కూటమిప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందన్నారు. టిడ్కో గృహ లబ్ధిదారులకోసం రేషన్ దుకాణం, వైద్య సేవా కేంద్రం వంటివి ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కూడా ఇక్కడే అందించేలా చూడాలని గతనెల 26న కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేసిన ప్రత్తిపాటి.. వారంలోనే రేషన్ సరఫరాను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అలానే ఇకపై అన్నిరకాల ప్రభుత్వ సేవలు టిడ్కో లబ్ధిదారుల చెంతకే వస్తాయని, ప్రాథమిక వైద్యకేంద్రాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డి.ఎస్.వో , ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు జంగా సుజాత, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై ఒక్కో సినిమాను మాత్రమే చేస్తా-అలియా

-తన జీవితం చాలా సంతోషంగా ఉందన్న టాప్ హీరోయిన్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ఇప్పుడు తన కెరీర్‌లో మరో కొత్త దశను ఆస్వాదిస్తోంది. వరుసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో టాప్‌లో కొనసాగుతున్న అలియా... తాజాగా తన పని తీరులో కీలక మార్పులు చేసుకుంటోంది. ఇప్పటివరకు ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయడమే అలవాటుగా ఉన్న ఆమె, ఇకపై ఆ పద్ధతికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాది అలియా 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' వంటి భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు తల్లిగా తన బాధ్యతలకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై అలియా స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అలియా, మాతృత్వం తన జీవితాన్ని ఎలా మార్చిందో ఓపెన్‌గా మాట్లాడింది. "రాహా మా జీవితంలోకి వచ్చిన తర్వాత నా ప్రొఫెషనల్ లైఫ్ పూర్తిగా మారిపోయింది. బిడ్డను చూసుకోవాల్సిన బాధ్యత కారణంగా నా పనిలో సహజంగానే వేగం తగ్గింది. అయినా నేను చాలా సంతృప్తిగా, సంతోషంగా ఉన్నాను" అని అలియా చెప్పింది. ఇంతకుముందు లాగా ఒకేసారి రెండు మూడు సినిమాలకు సైన్ చేయడం ఇక సాధ్యం కాదని స్పష్టం చేసింది. "ఇప్పుడు ఒకే సినిమా చేస్తున్నాను. కానీ ఆ పాత్రకు వంద శాతం న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. క్వాలిటీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాను" అని అలియా వెల్లడించింది. తల్లి అయిన తర్వాత యాక్షన్ సన్నివేశాలు చేయడం పెద్ద సవాలేనని కూడా అలియా అంగీకరించింది. ప్రస్తుతం తాను నటిస్తున్న 'ఆల్ఫా' సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొంటున్నట్లు చెప్పింది. "బిడ్డ పుట్టిన తర్వాత ఇలాంటి యాక్షన్ సీన్స్ చేయడం నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. నా శరీరం ఎంత శక్తివంతంగా ఉందో నాకు నేనే తెలుసుకున్నాను. నా శరీరంపై గౌరవం మరింత పెరిగింది" అని చెప్పుకొచ్చింది. మొత్తానికి అలియా భట్ ఇప్పుడు కెరీర్, కుటుంబం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకెళుతోంది. తల్లిగా మారిన తర్వాత కూడా తనలోని నటిని మరింత బలంగా తీర్చిదిద్దుకుంటూ, సినిమాల్లో కొత్త ఛాలెంజ్‌లకు సిద్ధమవుతున్న అలియా నిర్ణయం అభిమానుల్లో ప్రశంసలు అందుకుంటోంది

# టైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి





అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్జడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# సైలెంట్ అయిన సాయి పల్లవి..



ప్రముఖ హీరోయిన్ సాయి పల్లవి.. నటనతోనే కాదు అందంతో. అద్భుతమైన డాన్స్ పెర్ఫార్మెన్స్ తో అందరి హృదయాలను దోచుకుంది. లేడీ పవర్ స్టార్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న సాయి పల్లవి.. చివరిగా అమరన్, తండేల్ వంటి చిత్రాలతో భారీ బ్లాక్ బస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకున్న ఈమె.. అప్పటినుంచి మరో సినిమాలో నటించలేదు. కానీ హిందీ రామాయణం సినిమాలో సీత పాత్రలో అవకాశం అందుకుంది. హై బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం కావడంతో ఈ సినిమాపై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. అయితే ఈ సినిమా కంటే ముందు ఈమె మేరే రహో అని హిందీ సినిమాలో నటించింది. ఈ సినిమా గత ఏడాది డిసెంబర్లోనే విడుదల కావాల్సి ఉండగా ఈ ఏడాది జూన్ 2026 కి వాయిదా పడింది. నిజానికి తండేల్ తర్వాత తెరపై కనిపించకుండా ప్రేక్షకులను, అభిమానులను నిరాశపరిచిన సాయి పల్లవి ఏడాది ఖచ్చితంగా తెరపై కనిపించి అలరిస్తుంది అని అభిమానులు ఎంతగానో ఎదురు చూశారు. కానీ నిరాశ తప్పలేదు.. డిసెంబర్లో విడుదల కావాల్సిన సినిమా కూడా సడన్గా వాయిదా పడేసరికి సాయి పల్లవి ఎందుకు సైలెంట్ అయింది అనే కామెంట్లు వ్యక్తం అయ్యాయి. అయితే ఇలా సడన్గా ఈ సినిమా విడుదల కాకపోవడానికి కారణం పెద్ద సినిమాల సందడే అనే చెప్పాలి. గత ఏడాది డిసెంబర్లో బాలకృష్ణ అఖండ 2, అవతార్ యాష్ అండ్ ఫైర్, తూ మేరీ మైన్ తేరా మైన్ తేరా తూ మేరీ, ధురంధర్ వంటి చిత్రాల విడుదలే ఈ సినిమా వాయిదాకి కారణమని తెలుస్తోంది వాస్తవానికి రణ్ వీర్ సింగ్ ధురంధర్ సినిమా మేనియా ఇప్పటికీ కొనసాగుతోంది అని చెప్పాలి. 20 రోజుల్లోనే 1000 కోట్ల క్లబ్లో చేరిన ఈ సినిమా.. ఇప్పుడు 1200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి దూసుకుపోతోంది. ఈ సినిమా దెబ్బకు అటు అవతార్ 3, అనన్య పాండే , కార్తీక్ ఆర్యన్ కాంబినేషన్లో వచ్చిన రొమాంటిక్ లవ్ స్టోరీ తూ మేరీ మైన్ తేరా మైన్ తేరా తూ మేరీ చిత్రాలు కూడా డిజాస్టర్ గా నిలిచాయి. ఇలాంటి సమయంలో తమ సినిమా విడుదల చేయడం కరెక్ట్ కాదని భావించిన ఈ చిత్ర నిర్మాత అమీర్ ఖాన్ ఈ సినిమాను వాయిదా వేశారు. అయితే ఈ సినిమా వాయిదా పడిన తర్వాత విడుదల తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. మరొకవైపు మేరే రహో సినిమా అంచనాలను అందుకోలేదేమో అనే ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. ఒకవేళ ఈ సినిమా గనుక నిరాశపరిస్తే ఈ చిత్ర ఫలితం ప్రభావం రామాయణం పై పడుతుందని.. అటు అభిమానులు కూడా భయపడుతున్నారు. అందుకే ఈమె కెరియర్ ఈ సినిమా ఫలితంపై ఆధారపడింది అనే కామెంట్లు కూడా వ్యక్తం అవుతున్నాయి. అయితే దీనిపై సినీ విశ్లేషకులు విభేదిస్తున్నారు. ఎందుకంటే మేరే రహో చిత్రం కేవలం హిందీ చిత్రంగా మాత్రమే చూస్తారు. కానీ రామాయణం సినిమా పాన్ ఇండియా సినిమాగా చిత్రీకరించబోతున్నారు. కాబట్టి ఈ ప్రాంతీయ చిత్రం రామాయణంపై ప్రభావితం చూపించదు అని చెబుతున్నారు. ఏది ఏమైనా పాన్ ఇండియా సినిమా విడుదలకు ముందే సాయి పల్లవి మంచి విజయాన్ని అందుకోవాల్సి ఉంటుంది. మరి ప్రస్తుతం అందరి దృష్టి మేరే రహో సినిమా విడుదలపైనే ఉంది. మరి ఈ సినిమా బ్లాక్ బస్టర్గా నిలుస్తుందా? లేక డిజాస్టర్ గా నిలుస్తుందా? అసలు సాయి పల్లవికి హిందీలో మార్కెట్ ఎలా ఉండబోతోంది విషయం తెలియాల్సి ఉంది 4





# సంయుక్త మీనన్ .. ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.